ఆధునిక ప్రపంచం - పరికరాలు

1. నిత్యజీవితానికి అనుగుణంగా వస్తువులను తీర్చిదిద్దడంలో సహాయపడే శాస్త్రం?

జ. సమాచార ప్రసార సాంకేతిక శాస్త్రం

2. ఎలక్ట్రాన్ అనే ప్రాథమిక విద్యుదావేశాన్ని కనుగొన్నది?

జ. జె.జె. థామ్సన్ (1895)

3. ఎలక్ట్రాన్ ఆవిష్కరణతో ఆవిర్భవించిన భౌతికశాస్త్ర విభాగం?

జ. ఎలక్ట్రానిక్స్

4. విద్యుదయస్కాంత ఉనికిని ప్రతిపాదించినవారు?

జ. జేమ్స్ క్లర్క్ మేక్స్‌వెల్

5. విద్యుత్ అయస్కాంత తరంగాల ఆధారంగా తీగలు లేకుండా ఓ ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి వార్తలను ప్రసారం చేయడాన్ని ఏమంటారు?

జ. నిస్తంత్రీ విధానం

6. నిస్తంత్రీ విధానాన్ని కనుగొన్నది?

జ. మార్కొని(1901)

7. రేడియో, టీవీల్లో ప్రసార దశలు ఎన్ని రకాలుగా ఉంటాయి?

జ. 3

1) సమాచార ఉత్పాదన 2) వాటి ప్రసారణ 3) సమాచార శోధన

8. రేడియో ప్రసారాలు పౌనఃపున్య అవధి?

జ. 300 కిలో హెర్ట్జ్‌ల నుంచి 30 మెగా హెర్ట్జ్

9. అయస్కాంత రికార్డింగ్, పునరుత్పాదన దేని వల్ల సాధ్యపడుతుంది?

జ. విద్యుదయస్కాంతం

10. ఏ ఆవేశం వల్ల ఎలక్ట్రాన్ అత్యల్ప ద్రవ్యరాశి కలిగిన మూలకణంగా ఉంటుంది?

జ. రుణావేశం

11. లోహ వాహకాల్లో విద్యుత్ ప్రవాహం వేటి గమనం వల్ల జరుగుతుంది?

జ. ఎలక్ట్రాన్ వల్ల

12. అతి తక్కువ కాలంలో ప్రవహించే ఎలక్ట్రాన్‌ల ప్రవాహాలు?

జ. విద్యుత్ ప్రవాహ అంశాలు

13. రేడియో ప్రసార కేంద్రంలో ధ్వని తరంగాలు ఏ తరంగాలుగా మారుతాయి?

జ. విద్యుదయస్కాంత తరంగాలుగా

14. టెలివిజన్‌ను కనుగొన్నది?

జ. J.L. బయర్డ్

15. కాంతి కిరణాలు కొన్ని లోహపు తలాలపై పతనమైనప్పుడు ఎలక్ట్రాన్‌లను విడుదల చేయడాన్ని ఏమంటారు?

జ. కాంతి విద్యుత్ ఫలితం

16. కాంతి విద్యుత్ ఫలితంపై ఆధారపడి పనిచేసే సాధనం?

జ. టెలివిజన్

17. శూన్యంలో కాంతి వేగానికి సమాన వేగంతో ప్రయాణించే తరంగాలు?

జ. విద్యుదయస్కాంత తరంగాలు

18. శూన్యంలో కాంతి వేగం?

జ. 3×10^8 మీ/సె.

19. ఆడియో తరంగాలను ధ్వని తరంగాలుగా పురుత్పాందించేది?

జ. లౌడ్ స్పీకర్

20. టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌లో దృశ్యాల ఫోటోగ్రాఫ్‌లు క్షణిక విద్యుత్ ప్రవాహ అంశాలుగా మారడాన్ని ఏమంటారు?

జ. వీడియో తరంగాలు

21. టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌లో ధ్వని క్షణిక విద్యుత్ ప్రవాహ అంశాలు మారడాన్ని ఏమంటారు?

జ. ఆడియో తరంగాలు

22. టీవీ గ్రాహకం విద్యుదయస్కాంత తరంగాలను ఎలా గ్రహిస్తుంది?

జ. ఆంటెన్నా ద్వారా

23. మైక్రోఫోన్ ధ్వని తరంగాలను ఎలా మార్చుతుంది?

జ. విద్యుత్ ప్రవాహ అంశాలుగా

24. నిస్తంత్రి విధానంలో విద్యుత్ ప్రవాహ అంశాలు ఏ విధంగా మార్పు చెందుతాయి?

జ. విద్యుదయస్కాంత తరంగాలు

25. టీవీ ప్రసారాల పౌనఃపున్య అవధి?

జ. 30 మెగా హెర్ట్జ్‌ల నుంచి 300 మెగా హెర్ట్జ్

26. టెలిఫోన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?

జ. గ్రాహంబెల్(1897)

27. కాంతి విద్యుత్ ఫలితం వల్ల ఏర్పడిన ఎలక్ట్రాన్‌లు?

జ. ఫొటో ఎలక్ట్రాన్‌లు

28. గ్రామఫోన్ ప్లేటుపై ధ్వనిని ఉత్పత్తి చేసే విధానం?

జ. యాంత్రిక విధానం

29 ధ్వనిని రికార్డ్ చేసి పునరుత్పాదన చేసే పరికరం ?

జ. టేప్‌రికార్డర్

30. తెరపై నిలువు అడ్డు గీతలతో ఏర్పడే చిన్న చిన్న గళ్లలోకి ప్రతిబింబాన్ని పంచే ప్రక్రియ?

జ. స్కానింగ్

31. స్కానింగ్ సాంకేతికత అభివృద్ధి చెందక ముందు వస్తువును దేనితో స్కానింగ్ చేసేవారు?

జ. నిస్కావ్ డిస్క్‌తో

32. ప్రస్తుతం వస్తువును స్కానింగ్ చేయడానికి దేన్ని ఉపయోగిస్తున్నారు?

జ. వెకనో స్కోపు

33. వెకనో స్కోపు అంటే?

జ. కేథోడ్ కిరణాలు, కాంతి ఘటాలున్న ఓ కెమెరా

34. టీవీలో కావాల్సిన సంకేతాలను ఎంపిక చేసేవి?

జ. శృతి వలయాలు (శోధకాలు)

35. టీవీ ప్రసారాల్లో ధ్వని, చిత్రం రెండింటికి కావాల్సిన పౌనఃపున్య అవధి?

జ. 6 మెగా హెర్ట్జ్

36. సాధారణ టీవీని ఏమంటారు?

జ. కినీ స్కోప్

37. వలయంలో చిన్న చిన్న విద్యుత్ ప్రవాహాలను కొలిచే పరికరం?

జ. గాల్వానో స్కోపు

38. వీడియో తరంగాలను ఎలక్ట్రాన్‌ల కిరణాల సహాయంతో చిత్రంగా మార్చేది?

జ. పిక్చర్ ట్యూబ్

39. విద్యుత్ అయస్కాంత క్షేత్రాలు అతి త్వరితంగా మారడం వల్ల ఎలక్ట్రాన్‌లు అధిక పౌనఃపున్యంతో కంపించడం వల్ల ఏర్పడేవి?

జ. విద్యుదయస్కాంత తరంగాలు

40. టెలిఫోన్‌లో చిన్న తీగ చుట్టను ఏ అయస్కాంతానికి కలిపి ధ్వని తరంగాలను ప్రసారం చేస్తారు?

జ. గుర్రపు నాడా అయస్కాంతం

41. విద్యుదయస్కాంత తరంగాలు శూన్యంలో ప్రయాణించే వేగం?

జ. 3 లక్షల కి.మీ.

42. విద్యుదయస్కాంత తరంగాల ప్రసారంపై ఆధారపడి పనిచేసే సాధనం?

జ. రేడియో

43. ఏ పదార్థపు పూత పూసిన ప్లాస్టిక్ టేపును రికార్డింగ్ చేయడానికి ఉపయోగిస్తారు?

జ. అయాస్కాంత పదార్థం

44. ధ్వని తరంగాలను విద్యుత్ ప్రవాహాంశాలుగా మార్చే పరికరం?

జ. మైక్రోఫోన్

45. సినిమాటోగ్రఫీ అంటే?

జ. సినిమాలు తీసి ప్రదర్శించే విధానం

46. సినిమాటోగ్రఫీ ఎలా సాధ్యమైందని చెప్పవచ్చు?

జ. మన కంటి దృష్టిస్థిరత అనే ధర్మం ఆధారంగా

47. ఏదైనా ఓ వస్తువు ప్రతిబింబం మన కంటి రెటినాపై ఎంతకాలం నిల్వ ఉంటుంది?

జ. 1/16 సెకన్లు

48. ఓ వస్తువు ప్రతిబింబం రెటినాపై 1/16 సెకనుల కాలంలో నిల్వ ఉండటాన్ని ఏమంటారు?

జ. కంటి దృష్టి స్థిరత

49. సినిమాటోగ్రఫీలో మాట్లాడుతున్న లేదా పరిగెత్తుతున్న దృశ్యాన్ని మన చూడాలంటే ఎన్ని సార్లు ఫొటో తీయాలి?

జ. సెకనుకు 16 సార్లు కంటే ఎక్కువ

50. సినీ ప్రొజెక్టర్‌లో రీలులోని ఫిల్మ్‌ను ఏ విధంగా కాంతివంతం చేస్తారు?

జ. శక్తివంతమైన కాంతిజనకంతో

51. రీలులోని ఫిల్మ్‌కు, కటకానికి మధ్య దూరం ఎంత ఉండాలి?

జ. కటక నాభ్యంతరం కంటే కొంచెం ఎక్కువ – 2F కంటే ఎక్కువ (F - 2F ల మధ్య)

52. అయస్కాంత రికార్డింగ్, పునరుత్పాదన టేప్ రికార్డులో దేని వల్ల సాధ్యం?

జ. విద్యుదయస్కాంతం వల్ల

53. ధ్వనిని గుండ్రటి లోహపు పలకలపై ఏ రూపంలో రికార్డు చేస్తారు?

జ. ఆనవాళ్లు లేదా గుర్తుల రూపంలో

54. రేడియో, టీవీ, సెల్ వంటి సాధనాల తయారీకి మూల కారణం?

జ. ఎలక్ట్రాన్

55. సినీ ప్రొజెక్టర్‌ల్లో ఫిల్మ్‌కూ, కటకానికీ మధ్య దూరం F - 2F మధ్య ఉన్న తెరపై ప్రతిబింబం?

జ. పెద్దగా వృద్ధీకరణ ప్రతిబింబం

56. అయస్కాంత పదార్థంతో పూత పూసిన ప్లాస్టిక్ టేప్‌పై ధ్వనిని ఏ రూపంలో రికార్డింగ్ చేయవచ్చు?

జ. అయస్కాంతత్వం రూపంలో

57. మైక్రోఎలక్ట్రానిక్ వ్యవస్థలో I.C.ల్లో ప్రముఖ పాత్ర వహించేది?

జ. ట్రాన్సిస్టర్

58. రేడియ పౌన:పున్యం వాహక తరంగాలకు సమాచార తరంగాలను కలిపే ప్రక్రియ?

జ. మాడ్యులేషన్

59. మాడ్యులేషన్ చేసిన సమాచారాన్ని వాహక తరంగాల నుంచి వేరు చేయడాన్ని ఏమంటారు?

జ. డీ మాడ్యులేషన్

60. ప్రతిబింబంలోని వివిధ భాగాల్లో ఉండే కాంతి తీవ్రతలోని తేడాలను శోధించేవి?

జ. కాంతి ఘటాలు

61. టీవీ కేంద్రాలు వేర్వేరు అవధులున్న r.f. వాహక తరంగాలను ఉపయోగించడాన్ని ఏమంటారు?

జ. ఛానల్స్

62. ఆడియో r.f. వాహక తరంగం విలువ?

జ. 4.5 మెగా హెర్ట్జ్

63. సాధారణ టీవీ విద్యుత్ సంకేతాలను వేటిగా మార్చుతుంది?

జ. కాంతి సంకేతాలుగా